# సంఖ్యా కాండము 8వ అధ్యాయము

## బంగారు దీపవృక్షము

1 యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - నీవు అహరోనుతో 2 నీవు దీపములను వెలిగించునప్పుడు ఆ యేడు దీపముల
వెలుగు దీపవృక్షమునకు ముందు పడునట్లు వాటిని వెలిగింపవలెనని చెప్పుమనెను. అహరోను ఆలాగు చేసెను. 3 యెహోవా మోషేకు
ఆజ్ఞాపించినట్లు అతడు దీపవృక్షమునకు ఎదురుగా దాని దీపములను వెలిగించెను. 4 ఆ దీపవృక్షము బంగారు నకిషిపనిగలది;అది దాని
స్తంభము మొదలుకొని పుష్పములవరకు నకిషి పనిగలది; యెహోవా కనుపరచిన మాదిరినిబట్టి మోషే ఆ దీపవృక్షమును చేయించెను.

**Numbers 8**: ***The lamps of the sanctuary. (1-4)*** 8:1 And the LORD spake unto Moses, saying, 8:2 Speak
unto Aaron, and say unto him, When thou lightest the lamps, the seven lamps shall give light over against the candlestick. 8:3
And Aaron did so; he lighted the lamps thereof over against the candlestick, as the LORD commanded Moses. 8:4 And this work
of the candlestick *was of* beaten gold, unto the shaft thereof, unto the flowers thereof, *was* beaten work: according unto the
pattern which the LORD had shewed Moses, so he made the candlestick.

## లేవీయులనుపవిత్రపరచుటకు పాపపరిహారార్థజలము

5 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - నీవు ఇశ్రాయేలీయులలోనుండి 6 లేవీయులను ప్రత్యేకించి వారిని
పవిత్రపరచుము. 7 వారిని పవిత్రపరచుటకు నీవు వారికి చేయవలసినదేమనగా, వారిమీద పాపపరిహారార్థజలమును ప్రోక్షింపుము;
అప్పుడు వారు మంగలి కత్తితో తమ శరీరమంతయు గొరిగించుకొని 8 తమ బట్టలు ఉదుకుకొని పవిత్రపరచుకొనిన తరువాత వారు
ఒక కోడెను దాని నైవేద్యమును, అనగా తైలముతో కలిసిన గోధుమపిండిని తేవలెను. నీవు పాపపరిహారార్థబలిగా మరియొక కోడెను
తీసికొని రావలెను. 9 అప్పుడు నీవు ప్రత్యక్షపు గుడారము ఎదుటికి లేవీయులను తోడుకొని వచ్చి ఇశ్రాయేలీయుల సర్వసమాజమును
పోగుచేయవలెను. 10 నీవు యెహోవా సన్నిధికి లేవీయులను తోడుకొనివచ్చిన తరువాత ఇశ్రాయేలీయులు తమ చేతులను ఆ లేవీయుల
మీద ఉంచవలెను. 11 లేవీయులు యెహోవా సేవచేయువారవుటకు అహరోనును ఇశ్రాయేలీయులును ప్రతిష్ఠార్పణముగా వారిని
యెహోవా సన్నిధిని ప్రతిష్ఠింపవలెను. 12 లేవీయులు ఆ కోడెల తలలమీద తమ చేతులుంచిన తరువాత నీవు లేవీయుల నిమిత్తము
ప్రాయశ్చిత్తము చేయునట్లు యెహోవాకు వాటిలో ఒకదానిని పాపపరిహారార్థబలిగాను రెండవ దానిని దహనబలిగాను అర్పించి
13 అహరోను ఎదుటను అతని కుమారుల యెదుటను లేవీయులను నిలువబెట్టి యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా వారిని అర్పింవలెను.
14 అట్లు నీవు ఇశ్రాయేలీయులలో నుండి లేవీయులను వేరుపరచవలెను; లేవీయులు నావారైయుందురు. 15 తరువాత నీవు వారిని
పవిత్రపరచి ప్రతిష్ఠార్పణముగా వారిని అర్పించినప్పుడు లేవీయులు ప్రత్యక్షపు గుడారములో సేవచేయుటకై లోపలికి వెళ్లవచ్చును.
16 ఇశ్రాయేలీయులలో వారు నా వశము చేయబడినవారు; తొలిచూలియైన ప్రతివానికిని, అనగా ఇశ్రాయేలీయులలో ప్రథమ సంతాన
మంతటికిని ప్రతిగా వారిని నేను తీసికొనియున్నాను. 17 ఏలయనగా మనుష్యులలోను పశువులలోను ఇశ్రాయేలీయులలో తొలిచూలి
యైనది యావత్తును నాది; ఐగుప్తు దేశములో తొలిచూలియైన ప్రతివానిని నేను సంహరించినవాడు వారిని నాకొరకు ప్రతిష్ఠించుకొంటిని.
18 ఇశ్రాయేలీయులలో తొలిచూలియైన ప్రతివానికి మారుగా లేవీయులను తీసికొనియున్నాను. 19 మరియు ప్రత్యక్షపు గుడారములో
ఇశ్రాయేలీయుల నిమిత్తము సేవచేయుటకును, ఇశ్రాయేలీయులలో లేవీయులను అహరోనుకును అతని కుమారులకును ఇచ్చి అప్పగించి
యున్నాను. అందువలన ఇశ్రాయేలీయులు పరిశుద్ధమందిరమునకు సమీపించునప్పుడు ఏ తెగులైనను ఇశ్రాయేలీయులకు సంభవింపక
పోవును అని చెప్పెను. 20 అప్పుడు మోషే అహరోనులును ఇశ్రాయేలీయుల సర్వసమాజము యెహోవా లేవీయులను గూర్చి మోషేకు
ఆజ్ఞాపించిన సమస్తమునుబట్టి లేవీయులయెడల చేసిరి; ఇశ్రాయేలీయులు వారికి అట్లే చేసిరి. 21 లేవీయులు తమ్మును పవిత్రపరచు
కొని తమ బట్టలు ఉదుకుకొనిన తరువాత అహరోను యెహోవా సన్నిధిని ప్రతిష్ఠార్పణముగా వారిని అర్పించెను.వారిని పవిత్రపరచుటకు
అహరోను వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసెను. 22 తరువాత లేవీయులు అహరోను ఎదుటను అతని కుమారుల యెదుటను
ప్రత్యక్షపు గుడారములో సేవచేయుటకు లోపలికి వెళ్లిరి. యెహోవా లేవీయులనుగూర్చి మోషేకు ఆజ్ఞాపించినట్లు అతడు వారియెడల
చేసెను. 23 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను - ఇది లేవీయులను గూర్చిన విధి. 24 ఇరువదియైదేండ్లు మొదలుకొని
పైప్రాయముగల ప్రతివాడును ప్రత్యక్షపు గుడారముయొక్క సేవలో పని చేయుటకు రావెలను. 25 అయితే ఏబదిఏండ్ల వయస్సు
పొందిన పిమ్మట వారు ఆ పని మాని ఊరకుండవలెను. 26 వారు కాపాడవలసిన వాటిని కాపాడుటకు ప్రత్యక్షపు గుడారములో తమ
గోత్రపువారితో కూడ పరిచర్య చేయవలెనుగాని పనిచేయవలదు. లేవీయులు కాపాడవలసిన వాటి విషయము నీవు వారికి ఆలాగు
నియమింపవలెను.

***Consecration of the Levites, and their service.*** 8:5 And the LORD spake unto Moses, saying, 8:6 Take the
Levites from among the children of Israel, and cleanse them. 8:7 And thus shalt thou do unto them, to cleanse them: Sprinkle

water of purifying upon them, and let them shave all their flesh, and let them wash their clothes, and *so* make themselves clean. 8:8 Then let them take a young bullock with his meat offering, *even* fine flour mingled with oil, and another young bullock shalt thou take for a sin offering. 8:9 And thou shalt bring the Levites before the tabernacle of the congregation: and thou shalt gather the whole assembly of the children of Israel together: 8:10 And thou shalt bring the Levites before the LORD: and the children of Israel shall put their hands upon the Levites: 8:11 And Aaron shall offer the Levites before the LORD *for* an offering of the children of Israel, that they may execute the service of the LORD. 8:12 And the Levites shall lay their hands upon the heads of the bullocks: and thou shalt offer the one *for* a sin offering, and the other *for* a burnt offering, unto the LORD, to make an atonement for the Levites. 8:13 And thou shalt set the Levites before Aaron, and before his sons, and offer them *for* an offering unto the LORD. 8:14 Thus shalt thou separate the Levites from among the children of Israel: and the Levites shall be mine. 8:15 And after that shall the Levites go in to do the service of the tabernacle of the congregation: and thou shalt cleanse them, and offer them *for* an offering. 8:16 For they *are* wholly given unto me from among the children of Israel; instead of such as open every womb, *even instead of* the firstborn of all the children of Israel, have I taken them unto me. 8:17 For all the firstborn of the children of Israel *are* mine, *both* man and beast: on the day that I smote every firstborn in the land of Egypt I sanctified them for myself. 8:18 And I have taken the Levites for all the firstborn of the children of Israel. 8:19 And I have given the Levites *as* a gift to Aaron and to his sons from among the children of Israel, to do the service of the children of Israel in the tabernacle of the congregation, and to make an atonement for the children of Israel: that there be no plague among the children of Israel, when the children of Israel come nigh unto the sanctuary. 8:20 And Moses, and Aaron, and all the congregation of the children of Israel, did to the Levites according unto all that the LORD commanded Moses concerning the Levites, so did the children of Israel unto them. 8:21 And the Levites were purified, and they washed their clothes; and Aaron offered them *as* an offering before the LORD; and Aaron made an atonement for them to cleanse them. 8:22 And after that went the Levites in to do their service in the tabernacle of the congregation before Aaron, and before his sons: as the LORD had commanded Moses concerning the Levites, so did they unto them. 8:23 And the LORD spake unto Moses, saying, 8:24 This *is it* that *belongeth* unto the Levites: from twenty and five years old and upward they shall go in to wait upon the service of the tabernacle of the congregation: 8:25 And from the age of fifty years they shall cease waiting upon the service *thereof,* and shall serve no more: 8:26 But shall minister with their brethren in the tabernacle of the congregation, to keep the charge, and shall do no service. Thus shalt thou do unto the Levites touching their charge.